గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కాపు/41/5'11" / (Unmarried, Govt. ఆఫీసర్, 75,000/- PM, దృష్టిలోపం) గల వరునికి, కేవలం వివాహం అలస్యమైన 30yrs పై బడిన Unmarried హిందూ వధువు కావలెను. Ph: 9177904999 (No Brokers). [H-793612]

రెడ్డి/32y/5'9"/M.Tech/MS/10 లక్షలు నెలకు/60Cr ప్రాపర్టీ Only Sonకి వధువు కావలెను. డైరెక్ట్. No Brokers. 8019468462, 8897213126 [H-793430]

40 సం॥ వయసు కలిగి, అవివాహితుడైన PG చదివిన 5.7'' ఎత్తు, 25 లక్షల ఆదాయం, హైదరాబాద్‌లో సెల్ఫ్ ఎంప్లాయి వరునికి వధువు కావలెను. సం॥ 9985637279 [WB-30813]

రెడ్డి: OC/30/5'8"/B.Tech/4 Lakhs. pm/ కోట్ల ఆస్తి/ వరుడికి మంచి వధువు కావలెను. వెరివెరి అర్జెంటు. Ph: 6303293337, వాట్సప్: 8187063655 [H-14034]

SC మాల & క్రిస్టియన్: M.Tech/C.Govt. కస్టమ్స్ ఇన్స్‌పెక్టర్/ 80,000- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. Ph: 9676995093 [H-14034]

SC మాదిగ & క్రిస్టియన్: B.Tech(సివిల్)/ Govt A.E.E/ R&B Dept/ 85000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. Ph: 9676995093, 9703978131 [H-14034]

క్రిస్టియన్ మాల: B.Tech/ C.Govt మేనేజర్ / SBI/ 70,000/- pm/ 5'10" ఎత్తు/ 30 సం॥ల వెల్‌సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. Ph: 8790016395 [H-14034]

రెడ్డి హైప్రొఫైల్: 30 బిజినెస్ ఫ్యామిలీ *PG, 28, జాబ్ * రెడ్డి, USA, 32 డివోర్స్ *డాక్టర్, రెడ్డి, 36, డివోర్స్ *వ్యాపారవేత్త 51, విడో *రెడ్డి దేశ/విదేశ ఫస్ట్, సెకండ్ అలస్యం Matches కోసం Contact: 6304826162 [H-14034]

36 సం.ల/బిజినెస్ చేస్తున్న ప్రాపర్టీ ఉన్న వరుడుకి రెండవ/విడో పిల్లలు ఉన్న వారు అయినా సంప్రదించండి. దౌరీ, కుల ప్రసక్తి లేదు. ఫోన్ : 6301055248, 8331825043 [HA-30284]

రెడ్డి:33/ 5.6/ Govt.Job /35,000/P.M. వరుడికి రెడ్డి/B.Tech/జాబ్ చేస్తున్నా ok. అందమైన వధువు కావలెను. డైరెక్ట్‌గా సం.ప్ర॥99637 93636. [L-798904]


Reddy/40/5.6/B.Tech Software employee good salary any 1st and 2nd FAIR అందమైన అమ్మాయి తోడుకు కావలెను. Direct contac t: 73375 86682 [L-798903]

వైశ్య(డైరెక్ట్) 52/5'3 లేట్ మ్యారేజ్ B.A.,B.L. బిజినెస్ చేస్తున్న వెల్‌సెటిల్డ్ వరునికి వధువు కావలెను. (1లేదా 2వ మ్యారేజి) A.P., W.G.Dist., తణుకు. సంప్ర: 93812 12746. [P-1871]

★

అమ్మాయి కావలెను అన్ని కులాలు 1వ చదువు అవసరం లేదు. కోమట్ల అబ్బాయి 35, M.Sc., M.Ed., ప్రైవేట్ లెక్చరర్ 18 వేలు, ఆస్తి 40 లక్షలు, నల్లగొండ. : 9121325068 [Y-772549]

వరుడు కావలెను



కుల ఆస్తి పట్టింపు లేదు/బిజినెస్, జాబ్, 2L/ PM 6 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి 1వ, 2వ వరుడు కావలెను. ముఖాముఖి కల్పించబడును. ఇల్లరికం OK ఖచ్చితంగా కుదుర్చబడును. Ph: 9704477206 [H-793384]

రెడ్డి/45yrs/ కుల పట్టింపులేదు/ ఫెయిర్/ovt. ఎంప్లాయ్, 1 లక్ష K (PM), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ, స & సొంత 3 ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok). సంప్ర: 8374802603 [H-793612]

కాపు/35yrs/ కుల పట్టింపులేదు/2nd మ్యారేజ్, Govt. ఎంప్లాయ్, 70K (PM), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ, బిజినెస్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok). సంప్ర: 9492081545 [H-793612]

డైవర్సీ 2వ పెళ్లి/36 yrs, Govt. ఎంప్లాయ్, 2,00,000/- (pm), వెల్‌సెటిల్డ్, కుల ప్రసక్తిలేని అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా Ok). సంప్ర: 8332006483 [H-793612]

39 yrs/ డైవర్సీ/ 2వ పెళ్లి/Govt. ఎంప్లాయ్, 2,50,000/- (pm), వెల్‌సెటిల్డ్, కుల ప్రసక్తిలేని అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా Ok). సంప్ర: 7386550413 [H-793612]

అవినాష్ రెడ్డి మ్యారేజస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి New York, BE, MS, 27, 6' 1", 100 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 6', Data Analyst, 80 K, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Atlanta, BE, MS, 29, 6', Engineer, 110 K, H1, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 29, 6' 1", Software Developer, 140 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Govt, MBA, 27, 5' 3", 18 L P/A, 18 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, MBA, 26, 5' 3", Hyderabad, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 26, 5'6", SWE, 130 K, H1, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK BE, MBA, 26, 5'6", 5 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి New York, BE (NIT), MS, 28, 6', Associate, 200 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 8", Sr SWE, 160 K, 30 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 29, 5' 8", Sr Analyst, 31 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5' 11", PG Doctor, Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5' 4", SWE, 22 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 5", Analytics, 50 Crores, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Sanjose, BE, MS, 28, 5' 3", Project Engineer, 150 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BDS, MDS, 28, 5' 8", Dental Doctor, 20 Crores, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

రెడ్డి/విడో/57/5'5"/V.Fair/Govt (HM)/25 ఎకరాల కొబ్బరి తోటలు/సొంత ఇల్లు రెంట్స్/2 L/PM గల ఏ బాదరబందీలేని సాంప్రదాయక వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 9492718486 [H-793384]

చౌదరి/విడో/55y/తెల్లనిచాయ/తక్కువ చదువు/చిన్న ఉద్యోగం/2 ఇల్లులు గల వెల్ సెటిల్డ్ ఒంటరి వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 8977079749 [H-793384]

కాపు/కుల పట్టింపు లేదు/2వ పెళ్ళి/59y/విడో/సొంత ఇల్లులు/ రెంట్స్/పిల్లలు లేరు/సొంత ప్రాపర్టీ ఎలాంటి బాదరబందీలేని వధువుకు వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్). Ph: 7799083590, 7386660643 [H-793384]

FC/విడో/60y/5'4"/Fair/రిటైర్డ్ పెన్షనర్/సొంత ఇల్లు & రెంట్స్/5 ఎకరాల పొలం/మంచి ఆర్థిక స్తోమత గల వెల్ సెటిల్డ్ వధువుకు మంచి స్నేహస్వభావం గల వరుడు కావలెను. కులప్రసక్తి లేదు. Ph: 7095845789 [H-793384]

కమ్మ/38y/5'5"/Bank Employ/Fair/80 వేలు నెలకు/20Cr ప్రాపర్టీ కల్గిన అందమైన వధువుకి Job/Business చేయు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 7396608019, 8019484384 [H-793430]

రెడ్డి/58y/5'3"/సొంత కోళ్లఫారం/2 లక్షలు నెలకు/20 ఎకరాల తోట కల్గిన విడో వధువుకి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 8019484384, 7396608019 [H-793430]

రెడ్డి/26 / 5'5" /M.Tech / 3 Lakhas PM/ 10Cr వధువుకి వరుడు కావలెను. డైరెక్ట్. No Brokers. Ph: 8897213126, 8019468462 [H-793430]

రెడ్డి/27y / 5'4 / B.Tech/MBA/SWE/ 18L P/A/Own Plots కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9848226983. [H-793526]

కుల పట్టింపు లేదు/విడో/55y/Guntur/లెక్చరర్/ Own House Rents/Well Settled/పిల్లలు పుట్టే అవకాశం ఏకైక వధువుకు Fc/Bc వరుడు కావలెను (పిల్లలున్నా Ok) ఫోన్: 7997175138. [H-793526]

2వ పెళ్ళి/రెడ్డి/కులప్రసక్తి లేదు/40y/PG/Govt ఆఫీసర్/ 3L P/M సొంత ఇల్లు+కారు పిల్లలు లేని కోట్ల ఆస్తి గల V. ఫెయిర్ వెల్‌సెటిల్ వధువుకు వరుడు కావలెను (పిల్లలున్నా & ఇల్లరికం Ok) ఫోన్: 7396213924. [H-793526]

రెడ్డి/25y/5'5/M.Tech/22L P/A/6 ఎ॥ ఫార్మ్ ల్యాండ్ Own House గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను ఫోన్: 9553652167. [H-793526]

క్రిస్టియన్ 2వపెళ్లి/ కులప్రసక్తి లేదు/ B.Tech/ SWE/ టీమ్‌లీడర్/75000/- pm /5'4" ఎత్తు/32 సం॥ల పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [H-14034]

2వ పెళ్లి: 52yrs/ 60,000/- pm/ Own House/ 20 ఎ॥రాల వరి పొలాలు గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. ఇల్లరికం అయినా OK Ph: 9381250286 [H-14034]


యాదవ: B.Tech(సివిల్)/ఏకైక కుమార్తె/ C.Govt. బ్యాంక్ P.O/ కెనరాబ్యాంక్/5'4" ఎత్తు/ 25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [H-14034]

రెండో పెళ్లి: 62y& 60y& 58Y& 56& 54Y& 53Y& 51y& 50y& 48y& 47y& 46y& 44y& 43y& 42y& 40y& 39y& 37y& 35y& 33y& 31y& 30y& 28y& 26y& 25y "మాసేవా" (Sinec: 1998). Ph/WA: Ph: 9291503949 [H-14034]

BC-C, 34, ఫెయిర్, డాక్టర్, MD, DM, న్యూరాలజీ, గవర్నమెంట్ హాస్పిటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు MD, DM, IAS/IRS వరుడు కావలెను. నో క్యాస్ట్. ✆ 9848 775 773. [B-1263160]

SC-మాల, హిందూ 2nd మ్యారేజ్ వయస్సు 39 H-5'3" M-Tech., ప్రైవేట్ జాబ్, జీతం : 80 వేలు, వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయి కావలెను. (హిందూ (or) క్రిస్టియన్స్ పర్వాలేదు) ✆ : 77949 11019 [R-1151815]

వేదికలు



Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-189438]

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IFS, IRS, గ్రూప్ I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 [HA-14131]

మైత్రీ మ్యారేజ్ బ్యూరో. Only for Reddys 3Cr to 300 కోట్ల Matches చూడబడును. Fast Settlement Local/ Abroad/ Business. G.S.Reddy. Ph: 8019468462, 8897213126 [H-793430]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, యాత, శ్రీశైవ, మా కస్టమర్లకు శ్రేయోభిలాషులకు, దీపావళి శుభాకాంక్షలు "శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో, DSNR, HYD వ్యవస్థాపకులు: స్వర్గీయ ఎస్.శారదా గౌడ్, ఎస్. రాములు గౌడ్ ఫోన్: 8790690909. [H-793526]

క్రిస్టియన్ మాల మాదిగ లేట్ మ్యారేజెస్ & సెకండ్ మ్యారేజస్ వధూవరులకై సంప్ర: Ph: 8790016395 [H-14034]

Fast Settlement-పెళ్లి సంబంధాలు-అన్ని కులాలు-అన్ని ప్రాంతాలు. సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్ VIPవారికిPersonal Service చేస్తాము. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, Cont: 7093722724. [T-1969]

ఫ్రీ రిజిస్ట్రేషన్ యాప్‌ని డౌన్లోడ్ చేసుకొని మీకు నచ్చిన పెళ్లి సంబంధం మీరే చూసుకోండి. www.rohinimarriagelines.com ✆ 94418 29644, 98490 58673, 94407 85888 (W) [B-950]

★

కుల పట్టింపులు లేని 1,2 & Late వరునికి / వధువునకు & ఇంకా పెళ్లికాని (రెడ్డి కులం) వరులకు & పేదింటి వధువులకు పెళ్లి సంబంధాలు చూడడం మా ప్రత్యేకత. Ph: 8019965137 / 8121065137 [H-788389]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు

3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

AP+TS+Metros: (Chennia + Bengaluru + Delhi + Mumbai) 1800/- for 4 Lines 485/- Extra Line

Andhra Pradesh: (Incl. Hyd) 1350/- for 4 Lines 375/- Extra Line

Telangana (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line

* Color 25% Extra

గమనిక: ప్రకటనలపై 5% GST అదనం

హైదరాబాద్ : 99122 25453 | వరంగల్ : 99516 02872
మెదక్ : 99122 25456 | నల్గొండ : 95055 08382
నిజామాబాద్ : 99122 20764 | మహబూబ్‌నగర్ : 99516 02829
కరీంనగర్ : 97059 33396 | ఖమ్మం : 99516 02868

సాక్షి టవర్స్, రోడ్ నం.1, బంజారాహిల్స్, Hyd ✆ 040-23256000 Ext: 6235/6230 Cell : 9912225453, umail2sakshi.ads@sakshi.com

మద్యం స్వాధీనం

సిద్దిపేటఅర్బన్: అనుమతి లేకుండా వాహనంలో మద్యం తరలిస్తుండగా సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై మధుసూదన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. నంగునూరు మండలం బద్దిపడగ గ్రామానికి చెందిన ఓరుగంటి గణేష్ రెడ్డి తన కారులో మద్యం తీసుకెళ్తుండగా వాహనాన్ని తనిఖీ చేశామని, అందులో 16 లీటర్ల మద్యం లభించిందన్నారు. దాని విలువ రూ. 3,500 ఉంటుందని తెలిపారు. మద్యాన్ని స్వాధీనం చేసుకొని తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

గాయపడిన కానిస్టేబుల్ మృతి


పరిగి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. పరిగి మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన ఫాజియా(26) సైబరాబాద్ కమిషనరేట్ పరిధి కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించేవాడు. రెండు వారాల క్రితం ఆయన రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సొంత గ్రామం నారాయణపురంలో శనివారం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారు. కానిస్టేబుల్ మృతిపట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టి.రామ్మోహన్ రెడ్డి సంతాపం తెలిపారు.

క్లుప్తంగా

అరుణాచల యాత్రకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

సిద్దిపేటకమాన్: ఈనెల 27వ తేదీన కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని అరుణాచలం పుణ్యక్షేత్రంలో గిరి ప్రదక్షిణ చేయాలనుకునే వారి సౌకర్యార్థం సిద్దిపేట నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడపనున్నట్లు సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25న సాయంత్రం సిద్దిపేట నుంచి బయలుదేరి కాణిపాక విఘ్నేశ్వర స్వామి ఆలయం, గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం 26న రాత్రి అరుణాచలం బస్సు చేరుకుంటుందన్నారు. గిరి ప్రదక్షణ అనంతరం 27న బయలుదేరి జోగులాంబ శక్తి పీఠం దర్శనం అనంతరం 28వ తేదీన రాత్రి వరకు తిరిగి సిద్దిపేటకు బస్సు చేరుకుంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9959226271 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి..



మాట్లాడుతున్న అమిత్

తాండూరు రూరల్: ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్‌సూచించారు. శనివారం తాండూరు పట్టణంలోని రిటర్నింగ్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఓటు వజ్రాయుధం అని, కావున ప్రతి ఒక్కరూ ఆ హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, సిబ్బంది తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వేయాలని చెప్పారు.

ఒక్కో పార్టీది ఒక్కో తీరు

సాధారణ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసినప్పటికీ నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలలో ఒక్కో పార్టీది ఒక్కోతీరుగా ఉంది. నామినేషన్ల గడువు ముగిసి పోలింగ్ సమీపిస్తున్నా ఒక పార్టీలో ఇంకా అసమ్మతి చల్లారకపోవడం విస్మయం కలిగిస్తోంది. ఆయా పార్టీల అభ్యర్థులు భారీగా జన సమీకరణ చేసి బలనిరూపణగా నామినేషన్ల ఘట్టాన్ని చేపట్టడం గమనార్హం.

– నర్సాపూర్



సమన్వయంతో బీఆర్‌ఎస్ ప్రచారం

అధికార బీఆర్‌ఎస్ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిల సమన్వయంతో నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. గతంలో మదన్‌రెడ్డి, సునీతారెడ్డి టికెట్ కోసం పోటీ పడ్డారు. పార్టీ టికెట్‌ను సునీతారెడ్డికి ఇచ్చి మదన్‌రెడ్డికి ఎంపీ అవకాశం ఇస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. పార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని సమష్టిగా పనిచేయాలని పార్టీ అభ్యర్థి సునీతారెడ్డి విజయమే ఎజెండాగా ముందుకు సాగాలని హితవు పలికిన అనంతరం మరింత ఉత్సాహంతో ఆ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. అలాగే పలు కుల సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి వారి మద్దతు కూడగట్టడంతో పాటు నామినేషన్‌కు సైతం భారీగా జన సమీకరణ చేసి అధికార పార్టీ నాయకులు నియోజకవర్గంలో తమపార్టీ బలాన్ని చాటారు. నామినేషన్‌కు ముందు నుంచే ఎన్నికల ప్రచారం ప్రారంభించి సగం గ్రామాల్లో పూర్తి చేశారు. నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ బలంగా ఉందని తమదే విజయమని పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఈనెల 16వ తేదీన నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొననున్నందున తమ బలం మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. ఇటీవల కొందరు పార్టీని వీడటంతో ఆ లోటును భర్తీ చేసేందుకు బీఆర్‌ఎస్ నాయకులు కసరత్తు చేస్తున్నారని తెలిసింది.

కాంగ్రెస్‌లో కుదిరిన సయోధ్య

కాంగ్రెస్ అధిష్టానం చొరవతో నర్సాపూర్ నియోజకవర్గ అసమ్మతి బుజ్జగింపులు శనివారం నాటికి ఒక కొలిక్కి వచ్చింది. టికెట్ కోసం ఆవుల రాజిరెడ్డి, గాలి అనిల్‌కుమార్, ఆంజనేయులుగౌడ్, రవీందర్‌రెడ్డి ప్రయత్నించగా పార్టీ ఆవుల రాజిరెడ్డికి టికెట్ ఇవ్వడంతో మిగిలిన ముగ్గురు నాయకులు తమ అనుచరులతో వేరు కుంపటి పెట్టారు. అందులో భాగంగా గాలి అనిల్‌కుమార్‌తో కాంగ్రెస్ అభ్యర్థిగా ఒక నామినేషన్, స్వతంత్ర అభ్యర్థిగా మరో సెట్ నామినేషన్ వేయించారు. అసమ్మతి నేతలు నామినేషన్ వేయడంతో పార్టీ అధిష్టానం వారితో చర్చించి శనివారం సయోధ్య కుదిర్చింది. అదే రోజు రాత్రి ఆవుల రాజిరెడ్డి, గాలి అనిల్‌కుమార్‌లు ప్రెస్‌మీట్ పెట్టి అందరం కలిసి పార్టీ గెలుపుకోసం కృషి చేస్తామని వెల్లడించారు. కాగా అగ్ర నాయకులు కలిసి పోయినా గ్రామస్థాయి నాయకులు ఏ మేరకు సమన్వయంతో ముందుకు వెళ్తారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

బీజేపీలో చల్లారని అసమ్మతి సెగ

నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీలో ఇంకా అసమ్మతి సెగ చల్లారలేదు. అయితే, పార్టీ అభ్యర్థి మురళీయాదవ్ తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. నామినేషన్ కార్యక్రమానికి ఇతర పార్టీలకు ధీటుగా జన సమీకరణ చేయడం గమనార్హం. టికెట్ కోసం మురళీయాదవ్, సింగాయిపల్లి గోపి, మల్లేష్‌గౌడ్, రఘువీరారెడ్డి ప్రయత్నించగా పార్టీ మురళీయాదవ్‌ను అభ్యర్థిగా ప్రకటించి బీ ఫామ్ ఇచ్చింది. దీంతో మిగిలిన ముగ్గురు నాయకులతో పాటు వారి సహచరులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పార్టీలో నెలకొన్న అసమ్మతిని తొలగించేందుకు అధిష్టానం తన వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉందని తెలిసింది. మురళీయాదవ్ నామినేషన్ రోజు బీజేపీ ర్యాలీ చేపట్టగా ఆ ర్యాలీలో ఈటల రాజేందర్ పాల్గొన్నప్పటికీ అసమ్మతి నాయకులు ర్యాలీకి హాజరుకాలేదు. నామినేషన్ల ఘట్టం పూర్తయినా అసమ్మతి సెగ చల్లారకపోవడం, పలువురు నాయకులు ప్రచారానికి దూరంగా ఉండటం పార్టీకి తీవ్ర నష్టమేనని అభిప్రాయపడుతున్నారు. మురళీయాదవ్‌కు పార్టీ అసమ్మతి నాయకుల మధ్య సయోధ్య కుదిర్చేందుకు అధిష్టానం చేపడుతున్న చర్యలు ఏ మేరకు ఫలితం ఇస్తాయో చూడాలి.

అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శం



నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను నంబర్ వన్‌గా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్‌లోని వైష్ణవి గార్డెన్స్‌లో జగదేవ్‌పూర్ మండలం బీజీ వెంకటాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజల ఆకాంక్షలను గుర్తించిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వాటిని నెరవేర్చేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారని చెప్పారు. ప్రస్తుత ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు బూటకపు మాటలతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జగదేవ్‌పూర్ ఎంపీపీ బాలేశంగౌడ్, సహకార సంఘం చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, జగదేవ్‌పూర్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వనగట్ల శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాల సీఎంను ఓడించండి

విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళీ



అక్కారంలో పేదల వివరాలు తెలుసుకుంటున్న ఆకునూరి మురళీ తదితరులు

గజ్వేల్: కేసీఆర్ లాంటి అబద్ధాలు ఆడే సీఎం దేశచరిత్రలో లేరని, ఈ ఎన్నికల్లో ఆయనను ఓడించాలని జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళీ పిలుపునిచ్చారు. శనివారం జాగో తెలంగాణ బస్సు యాత్ర గజ్వేల్‌కు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను కేసీఆర్ వమ్ము చేశారని ఆరోపించారు. అవినీతి విధానాలతో ప్రజలకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. గజ్వేల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారంలోనూ విఫలమయ్యారని ఆరోపించారు. ఇక్కడి పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందలేదని పేర్కొన్నారు. బీజేపీ సైతం ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఆరోపించారు. బీఆర్‌ఎస్, బీజేపీ అసంబద్ధ విధానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకే రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. కాగా బస్సుయాత్ర బృందం గజ్వేల్ మండలం అక్కారంలో పూరిగుడిసెలో నివసిస్తున్న పేదల వద్దకు వెళ్లి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు పద్మజ, వినాయక్‌రెడ్డి, రమ, గోవర్ధన్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్, వివిధ సంఘాల నాయకులు డాక్టర్ జగదీష్, అంజయ్య, సుదర్శన్, పులి కల్పన, మహేష్, రాంచంద్రం, ఎల్లయ్య, ఏగొండస్వామి, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలో సత్తా చాటాలి



జాతీయ పోటీలకు ఎంపికైన తెలంగాణ సీనియర్ మహిళా జట్టు

గజ్వేల్‌రూరల్: నేషనల్ ఫుట్‌బాల్ పోటీల్లో తెలంగాణ సత్తా చాటాలని ఏఐఎఫ్‌ఎఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, టీఎఫ్‌ఏ జనరల్ సెక్రటరీ, ఇంటర్నేషనల్ ఫుట్‌బాల్ ప్లేయర్ జీపీ ఫాల్గుణ పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియంలో తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సీనియర్ నేషనల్ మహిళల ఫుట్‌బాల్ క్యాంప్ శనివారం ముగిసింది. క్యాంపునకు రాష్ట్రవ్యాప్తంగా 60 మంది క్రీడాకారిణిలు 14 రోజుల పాటు పాల్గొనగా వీరిలో ప్రతిభ కనబర్చిన 22 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. వీరిలో గజ్వేల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన ఇద్దరు క్రీడాకారిణులు సోని, భాగ్యమ్మ సైతం ఉన్నట్లు తెలిపారు. వీరంతా ఈనెల 15న నుంచి కలకత్తాలో జరిగే నేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని చెప్పారు. జాతీయ స్థాయిలో జరిగే ఫుట్‌బాల్ పోటీల్లో రాష్ట్రం తరపున పాల్గొంటున్న క్రీడాకారులు అద్భుతమైన ఆటతీరును కనబర్చి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గజ్వేల్ ఫుట్‌బాల్ క్లబ్ అధ్యక్షుడు నాగేష్, జనరల్ సెక్రటరీ గణేష్, ట్రెజరర్స్ నరేష్, నాగేష్, సుగుణాకర్‌రెడ్డి, చక్రపాణిగౌడ్, క్లబ్ సభ్యులు శేఖర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం



రాయపోలు: కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడికి గొర్రె పిల్లను బహూకరిస్తున్న గ్రామస్తులు

రాయపోలు(దుబ్బాక)/వర్గల్(గజ్వేల్)/సిద్దిపేట జోన్/సిద్దిపేటరూరల్: గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. రాయపోలు మండలంలోని ఎల్కల్, బేగంపేట, దొడ్లపల్లి, వడ్డేపల్లి, వీరారెడ్డిపల్లి, వీరానగర్, అంకిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో శనివారం బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు పృథ్వీ కృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్సీ ఫారుఖ్‌హుస్సేన్ శనివారం ప్రచారం నిర్వహించారు. వర్గల్ మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు నాగరాజు, సమన్వయ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో రాష్ట్ర ఫుడ్స్ సంస్థ మాజీ చైర్మన్, నియోజకవర్గ బీఆర్‌ఎస్ సమన్వయకర్త ఎలక్షన్‌రెడ్డి పాల్గొన్నారు. సిద్దిపేటలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు పట్టణంలోని పలు వార్డుల్లో పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. నారాయణరావుపేట మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లిలో ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

యువకుల ఆందోళన



ఆందోళన చేస్తున్న యువకులను అడ్డుకుంటున్న పోలీసులు

చిన్నశంకరంపేట(మెదక్): తమకు బీసీ బంధు ఇవ్వలేదని బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో యువకులు ఆందోళనకు దిగారు. శనివారం మండలంలోని మల్లుపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొందరు యువకులు మాట్లాడుతూ తమకు బీసీ బంధు ఇవ్వలేదని, లబ్ధిదారుల ఎంపికలో గ్రామ నాయకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. యువకులు ప్రచార రథం వైపు దూసుకొచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకుని వెనక్కిపంపారు.

సాక్షి
సిద్దిపేట
ఆదివారం । 12 । నవంబర్ । 2023



ఖేడ్.. ఎలక్షన్ మూడ్

ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి స్తబ్ధతతో ఉన్న నారాయణఖేడ్ ఒక్క సారిగా ఎలక్షన్ జోష్‌లోకి వచ్చింది. వివరాలు 2లో ▸



పద్మపై ఫైట్

ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల విషయంలో కొన్నిసార్లు ఆసక్తికర విషయాలు సంతరించుకుంటాయి. వివరాలు 2లో ▸



అభివృద్ధే నా స్వప్నం

సంక్షేమం, అభివృద్ధే నా స్వప్నమని, ప్రగతికి పట్టం కట్టాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. వివరాలు 3లో ▸

న్యూస్‌రీల్

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా ప్రజలకు మంత్రి హరీశ్‌రావు శనివారం దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. దీపావళి పర్వదినాన్ని వేడుకగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. చిన్నపిల్లలు టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. శ్రీలక్ష్మీ నారాయణుని అనుగ్రహంతో అందరికి శుభం చేకూరాలని, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

మా ఓట్లన్నీ హరీశ్‌కే..



రంగాయపల్లి గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం

చిన్నకోడూరు(సిద్దిపేట): తమ ఓట్లన్నీ మంత్రి హరీశ్‌రావుకే వేస్తామని మండల పరిధిలోని రంగాయపల్లి గ్రామస్తులు శనివారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. హరీశ్ చొరవతోనే తమ గ్రామం పంచాయతీగా ఏర్పడి ఎంతో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. ఎడారిగా ఉన్న గ్రామం పచ్చని పంటలతో కళకళలాడుతోందని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలకు విద్యార్థిని ఎంపిక



అరీబా

మనోహరాబాద్ (తూప్రాన్): ఈనెల 16వ తేదీన హైదరాబాద్‌లో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలకు మనోహరాబాద్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అరీబా ఎంపికైనట్లు హెచ్‌ఎం రెహెన సుల్తానా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అర్హత పోటీల్లో తమ స్కూల్ విద్యార్థిని అరీబా ఎంపికైందన్నారు.

చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించండి

న్యాల్‌కల్(జహీరాబాద్): బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు గెలుపునకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ నాయకులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని మామిడ్గి గ్రామ శివారులో గల ఎస్‌ఎస్‌వీలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రతి కుటుంబం లబ్ధి పొందిందన్నారు. అదే విషయాన్ని ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, పాల్గొన్నారు.





దీపావళి శోభ మార్కెట్లలో దీపావళి పండుగ సందడి నెలకొంది. శనివారం జిల్లా కేంద్రంలో బంతిపూలు, ప్రమిదల అమ్మకంతో వీధులు పండుగ శోభను సంతరించుకున్నాయి. అలాగే పట్టణంలోని ఆలయాలు ముస్తాబు కాగా.. పట్టణంలోని పలు పాఠశాలల్లో ముందస్తు వేడుకలు నిర్వహించారు. - ప్రశాంత్‌నగర్(సిద్దిపేట)

దేఖ్లేంగే..!

ఎన్నికల బరిలో యువత

- నాలుగు నియోజకవర్గాల్లో 34 మంది పోటీ



సాక్షి, సిద్దిపేట: రాజకీయాల్లోకి యువత రావాలి అంటూ తరచూ నేతల ప్రసంగాలు చేస్తుంటారు. కానీ బరిలో నిలిచేందుకు రాజకీయ పార్టీలు అవకాశాలు ఇవ్వడం తక్కువ. యువతను ప్రోత్సహించి వారిని చట్ట సభల్లోకి పంపే అవకాశాలు చాలా అరుదుగా ఉంటాయి. జిల్లాలో హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల్లో 224 మంది నామినేషన్‌లు వేశారు. నాలుగు నియోజకవర్గాల పరిధిలో మూడు పదుల వయసున్న వారు ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్‌లు దాఖలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం 25 ఏళ్ల వయసున్న వారు పోటీ చేసేందుకు అర్హులు. దీంతో 30 ఏళ్ల వయసు ఉన్న యువత 34 మంది పోటీ చేసేందుకు నామినేషన్‌లను వేశారు.

గజ్వేల్ నియోజకవర్గంలో అత్యధికంగా..

గజ్వేల్ నియోజకవర్గంలో 30 ఏళ్ల వయసున్న వారు 17 మంది నామినేషన్‌లు వేశారు. ఇండిపెండెంట్‌లుగా నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన గోలి ప్రవీణ్(30), చప్యాల విజయ్(23) మనోహరాబాద్, నిజామాబాద్‌కు చెందిన కె కృష్ణ(30), కిరణ్ రాథోడ్(30)జహీరాబాద్, కొండపాకకు చెందిన భాను చందర్(28), ఎం బాబు(27), సాయితేజ(29) హైదరాబాద్ బండ్లగూడ, ముఖేష్‌రెడ్డి(27)సిద్దిపేట, కరుణాకర్(28) జగదేవ్‌పూర్, నిఖిల్ రెడ్డి(27) హైదరాబాద్ కూకట్‌పల్లి, ముత్యాలు(24)జగదేవ్‌పూర్, యుగ తులసి పార్టీ నుంచి హైదరాబాద్ హయత్‌నగర్‌లో నివాసం ఉండే సరితారెడ్డి(29), ఎం కరుణాకర్(28) బూర్గుపల్లి, బీఎస్పీ నుంచి ముట్రాజ్‌పల్లికి చెందిన వినోద్ కుమార్(29), కరీంనగర్‌కు చెందిన సంజయ్ కుమార్(27), బ్లూఇండియా పార్టీ నుంచి ఎస్ ప్రసాద్(28), భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ నుంచి ములుగుకు చెందిన భూంపల్లి కిశోర్(26)లు నామినేషన్ వేశారు.

సిద్దిపేటలో ఏడుగురు

సిద్దిపేట నియోజకవర్గం నుంచి 30 ఏళ్ల వయసున్న వారు ఏడుగురు నామినేషన్ వేశారు. రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ నుంచి దుబ్బాకకు చెందిన ప్రశాంత్(27), ఆబాద్ పార్టీ నుంచి సిద్దిపేటకు చెందిన నాగరామణ(30), యుగ తులసి పార్టీ నుంచి చిన్నగుండవల్లికి చెందిన కమలాకర్‌రెడ్డి(29), ఇండిపెండెంట్‌లుగా పిల్లి సాయికుమార్(25) చిన్నకోడూరు, తిరుపతి(30) హౌజింగ్ బోర్డుకాలనీ, శ్రీకాంత్(26) కొండపాక, ఎం సాయి(29) కంచరీబజార్‌లు నామినేషన్‌లను దాఖలు చేశారు.

హుస్నాబాద్‌లో 8 మంది

హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి 8 మంది 30 ఏళ్ల వయసు ఉన్న వారు నామినేషన్‌లను వేశారు. విద్యార్థుల రాజకీయ పార్టీ నుంచి కొనగంటి సందీప్(30) ధర్మసాగర్, నేషనల్ నవ క్రాంతి పార్టీ నుంచి ఎల్ రాజ్ కుమార్(29) భీమదేవరపల్లి, యుగ తులసి పార్టీ నుంచి సురేందర్(30) అక్కన్నపేట, ఇండిపెండెంట్లుగా సుంకరి సురేష్(29) అక్కన్నపేట, అజ్మీర అనిల్ కుమార్(26) అక్కన్నపేట, బి.రాజు (29) అక్కన్నపేట, బద్దం ప్రవీణ్ రెడ్డి(25) చిగురుమామిడి, మణిదీప్ (27) కోహెడ ఉన్నారు.

దుబ్బాకలో ఇద్దరు

దుబ్బాక నియోజకవర్గం నుంచి అదే గ్రామానికి చెందిన వేముల వెంకట ప్రసన్న(28), విజయ్‌కుమార్ (29)లు నామినేషన్ దాఖలు చేశారు.

70 ఏళ్లకు పైబడిన వారు నామినేషన్‌లు

70 ఏళ్లకు పైబడిన వృద్ధులు సైతం పోటీకి సై అంటున్నారు. గజ్వేల్‌లో ఇండిపెండెంట్‌లుగా ఆజాద్ జోషి(79) హైదరాబాద్, లక్ష్మీమనోహరం(71) హైదరాబాద్, సిద్దిపేటలో పోతుగంటి నర్సింహరెడ్డి(72) ఎన్సాన్‌పల్లి, బర్రె మల్లయ్య(70) మందపల్లిలు సైతం నామినేషన్‌లు వేశారు.

అసత్య ప్రచారాలను నమ్మొద్దు

జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ భూటియా



హుస్నాబాద్‌లోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను సందర్శించిన భూటియా

హుస్నాబాద్: సోషల్ మీడియా, మరే ఇతర సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే అసత్యపు ప్రచారాలను నమ్మవద్దని, ఎవరైనా ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్నింగ్ భూటియా హెచ్చరించారు. హుస్నాబాద్‌లో ఉన్న ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను శనివారం ఆయన సందర్శించారు. అనంతరం భూటియా మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. చెక్‌పోస్టుల్లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. రాత్రి సమయంలో తనిఖీ చేసేటప్పుడు టార్చ్ లైట్ తప్పక ఉపయోగించాలన్నారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక నియోజకవర్గాల్లో ఎక్కడైనా ఎన్నికలను ప్రభావితం చేసే ఏ అంశమైన ప్రజల దృష్టికి వస్తే తన మొబైల్ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి అలసత్వం చూపరాదని, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ నోడల్ అధికారి, ఏసీపీ సతీష్, సీఐ కిరణ్, హుస్నాబాద్, అక్కన్నపేట ఎస్సైలు మహేష్, వివేక్‌లు ఉన్నారు.

పార్టీలు సహకరించాలి

దుబ్బాకటౌన్: ఎన్నికల వాతావరణానికి భంగం కల్గిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ సింగ్ భూటియా అన్నారు. శనివారం దుబ్బాక పోలీస్‌స్టేషన్, లచ్చపేటలో ఈవీఎం స్ట్రాంగ్‌రూం, చెల్లాపూర్‌లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలన్నారు.

ఉల్లంఘనులపై కేసు తప్పదు



కేంద్ర బలగాలతో మాట్లాడుతున్న సీపీ శ్వేత

హుస్నాబాద్: ఎన్నికల సందర్భంగా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టి ఎలాంటి చర్యలకు దిగిన సదరు వ్యక్తులపై ఎంసీసీ (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ఉల్లంఘన కేసులు నమోదు చేయాలని సిద్దిపేట పోలీసు కమిషనర్ శ్వేత సిబ్బందికి సూచించారు. శనివారం స్థానిక స్టేషన్ ఆవరణలో ఈనెల 30న జరిగే ఎన్నికల అంశంపై క్రిటికల్, నార్మల్ పోలింగ్ కేంద్రాల గురించి సిబ్బందితో కలిసి ఆమె సమావేశం నిర్వహించారు. ఎన్నికలపై సామాన్యులకు నమ్మకం కలిగించడంలో పోలీసులు ముఖ్యమైన పాత్ర పోషించాలని కోరారు. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. నియామవళిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. నగదు, మద్యం, ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఎన్నికల ముందు రోజు, కౌంటింగ్ రోజు, కౌంటింగ్ తర్వాత చేయాల్సిన విధుల గురించి తెలిపారు. సమావేశంలో ఏసీపీ సతీశ్, సీఐ కిరణ్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రఘుపతి రెడ్డి, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, ఎస్సైలు మహేశ్, వివేక్, తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లో అప్రమత్తంగా ఉండండి

సివిల్ పోలీస్‌లతో కలిసి కేంద్ర బలగాలు... ఎన్నికల నిర్వహణలో ముఖ్య పాత్ర వహించాలని శ్వేత కోరారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉన్న కేంద్ర బలగాలకు దీపావళి పండుగ సందర్భంగా ఆమె స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే 19 రోజుల్లో ఎన్నికలు ఉన్నందున ప్రతి ఒక్కరూ మరింత అప్రమత్తంగా ఉండేలా విధులు నిర్వహించాలని సూచించారు.

మద్దూరు (హుస్నాబాద్): అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సీపీ శ్వేత అన్నారు. శనివారం మద్దూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

చేర్యాల(సిద్దిపేట): ఈ నెల 30న జరిగే ఎన్నికలు ప్రశాతం వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీ ఎస్.శ్వేత అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బైండోవర్లు, సీజ్ చేసిన డబ్బులు, నాన్ బేలబుల్ వారెంట్, ఎగ్జిక్యూటివ్, ప్రైవేట్ గన్స్ డిపాజిట్లు, ఫ్లాగ్ మార్చ్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌వర్క్ తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

సమన్వయంతో ఎన్నికల విధులు

సిద్దిపేటజోన్: స్థానిక సివిల్ పోలీసులతో సరిహద్దు భద్రతా దళాల సిబ్బంది సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న తీరు భేష్ అని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత అభినందించారు. శనివారం స్థానిక విపంచి ఆడిటోరియంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి జిల్లాలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సరిహద్దు భద్రతా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారని, సమష్టిగా పని చేస్తున్నారని అభినందించారు. అనంతరం వాహనాల తనిఖీ, ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా తీసుకునే జాగ్రత్తలు గూర్చి వివరించారు.

రెండు రోజుల్లో నిర్ణయం

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్



మాట్లాడుతున్న శ్రీకాంత్ గౌడ్

పటాన్‌చెరు టౌన్: బీజేపీ పటాన్‌చెరు అభ్యర్థి ఎంపిక విషయంలో స్థానిక నాయకుల అభిప్రాయ సేకరణ లేకుండా పార్టీ అభ్యర్థిని ఎంపిక చేసిందని పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ ఆరోపించారు. శనివారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో బీజేపీ నియోజకవర్గ స్థాయి నాయకులతో ఆయన సమావేశమయ్యారు. అభ్యర్థిని ఎంపిక చేసిన విధానం సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పార్టీలోని వారిని కించపరిచేలా అభ్యర్థి నందీశ్వర గౌడ్ దుర్భాషలాడారని, దీనిపై అధిష్టానానికి ఫిర్యాదు చేసినా స్పందించ లేదని చెప్పారు. పార్టీ రెండు రోజుల్లో స్పందించకపోతే పదవికి రాజీనామా చేస్తానని తెలిపారు. సమావేశంలో భారతీ నగర్ డివిజన్ అధ్యక్షుడు మన్నే శ్రీకాంత్, తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షుడు కోటే శంకర్, జిన్నారం మండల అధ్యక్షుడు బండి శ్రీకాంత్, పటాన్‌చెరు డివిజన్ అధ్యక్షుడు నాగరాజు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పుణ్యవతి, పటాన్‌చెరు మండల ఉపాధ్యక్షుడు సాయికుమార్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు జోగు ధన్‌రాజ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రాజగోపాల్ యాదవ్, మీడియా కోఆర్డినేటర్ సంగమేశ్, పట్టణ ఉపాధ్యక్షుడు ఆదిత్య, నాయకులు పాల్గొన్నారు.

శనీశ్వరాయనమః

వైభవంగా శనిత్రయోదశి మహోత్సవం



వర్గల్(గజ్వేల్): వర్గల్ శ్రీవిద్యాసరస్వతి శనీశ్వర క్షేత్రం శనిత్రయోదశి పర్వదిన వేడుకలతో అలరారింది. శనివారం ఈ మహోత్సవం సందర్భంగా ఆధ్యాత్మికతలు వెల్లివిరిశాయి. ఆలయ వ్యవస్థాపకులు చంద్రశేఖరసిద్ధాంతి పర్యవేక్షణలో వేదపండితులు తెల్లవారుజామున గణపతిపూజతో త్రయోదశి పర్వదిన వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం దాకా విడతల వారీగా భక్తుల సామూహిక తైలాభిషేక పూజలు కొనసాగాయి. వేదపండితులు వారితో శాస్త్రోక్తంగా శనీశ్వర పూజ జరిపించారు. అనంతరం శనీశ్వరుని మూలవిరాట్టుకు తిల తైలం సమర్పించారు. శనిదోషం తొలగించాలని ప్రార్థించారు. పర్వదిన వేళ కొండపైన విశేషాలంకృతులైన శ్రీవిద్యా సరస్వతి అమ్మవారిని దర్శించుకుని తరించారు. ఉప ఆలయాల్లో దేవతామూర్తులను దర్శించుకుని మహాప్రసాదం స్వీకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు శనీశ్వరునికి 750 తైలాభిషేకాలు జరిగాయని ఆలయ మేనేజర్ రఘుపవన్ తెలిపారు.



శనీశ్వరునికి సామూహిక తైలాభిషేక పూజలో భక్తులు

రెబల్స్‌కు బుజ్జగింపులు

- నర్సాపూర్ కాంగ్రెస్‌లో కుదిరిన సయోధ్య
- దేశ్‌పాండేతోనూ బీజేపీ ముఖ్యనేతల సంప్రదింపులు
- తన అనుచరులతో సమావేశమైన రాజేశ్వర్‌రావు



సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: అసమ్మతి నేతల బుజ్జగింపుల పర్వం కొనసాగుతోంది. కాంగ్రెస్, బీజేపీ టికెట్లు దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ నామినేషన్లు వేసిన నేతలతో ఆ పార్టీల ముఖ్యనేతలు సంప్రదింపులు జరిపారు. అభ్యర్థుల గెలుపు కోసం కలిసి పనిచేయాలని అసంతృప్త నేతలకు విజ్ఞప్తి చేశారు. నర్సాపూర్ కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడిన గాలి అనిల్‌కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ వేశారు. పార్టీ జాతీయ నాయకుడు కేసీ వేణుగోపాల్ ఆయనతో మాట్లాడి బుజ్జగించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆపార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత పార్లమెంట్ ఎన్నికల్లోనూ మెదక్ ఎంపీ టికెట్‌నే కేటాయించారు. మరోసారి సైతం అదే టికెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలుస్తోంది. కాగా ఆయన ఈసారి ఎలాగైనా అసెంబ్లీ బరిలో నిలవాలని భావించారు. నర్సాపూర్ టికెట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. నియోజకవర్గంలో గట్టి క్యాడర్‌ను కూడగట్టుకున్నారు. పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు సైతం చేశారు. స్థానికంగా ఉన్న సీనియర్ నేతలు రెడ్డిపల్లి ఆంజనేయులు, రవీందర్‌రెడ్డి సైతం ఆయన వెంటే ఉన్నారు. అనూహ్యంగా టికెట్ ఆవుల రాజిరెడ్డికి దక్కడంతో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఐదేళ్లుగా పార్టీకి సేవలందించిన తనకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీ వేణుగోపాల్ సంప్రదింపులు మేరకు ఆయన తన నిర్ణయం మార్చుకున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి విజయం కోసం పనిచేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ మేరకు నర్సాపూర్‌లో శనివారం ఓ ఫామ్‌హౌస్‌లో సమావేశమై ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఒకటీ రెండు రోజుల్లో గాలి.. తన నామినేషన్ ఉపసంహరించుకోనున్నారు. మొత్తం మీద నర్సాపూర్ నేతల్లో సయోధ్య కుదిరినట్లయింది.

అనుచరులతో దేశ్‌పాండే సమావేశం

సంగారెడ్డి బీజేపీ టికెట్ ఆశించి భంగపడిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే శనివారం కొండాపూర్‌లో తన అనుచరులతో సమావేశమయ్యారు. కాగా, పులిమామిడి రాజుకు దక్కడంపై తీవ్ర ఆవేదనకు గురయ్యారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద నుంచే రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఫోన్ చేసి నిలదీశారు. మరోవైపు ఆయన అనుచరులు, రాష్ట్ర నాయకుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఐదేళ్లుగా నియోజకవర్గంలో పార్టీని మోసిన తనకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయం వద్ద ఆయన అనుచరులు సైతం నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం ఓ ఫాంహౌస్‌లో ముఖ్య అనుచరులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది.



గాలి అనీల్‌కుమార్



రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే

దేశ్‌పాండేతో మాట్లాడిన రాజు

సంగారెడ్డి టికెట్ దక్కకపోవడంతో తీవ్ర అసమ్మతి వ్యక్తం చేసిన దేశ్‌పాండేతో బీజేపీ అభ్యర్థి పులిమామిడి రాజు మాట్లాడారు. పార్టీ గెలుపు కోసం తనకు సహకరించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి కూడా ఆయనతో మాట్లాడి బుజ్జగించినట్లు తెలుస్తోంది. తన అనుచరులతో చర్చించాక నిర్ణయం తీసుకుంటానని పులిమామిడి రాజుతో దేశ్‌పాండే చెప్పినట్లు సమాచారం. మొత్తం మీద సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో రెబల్ అభ్యర్థుల బుజ్జగింపులు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది.

పద్మపై 19 ఏళ్లుగా ఫైట్

- మైనంపల్లి కుటుంబీకులు పోటాపోటీ
- నాడు తల్లిదండ్రులు, నేడు కుమారుడు
- మెతుకు సీమలో ఆసక్తికర పోరు
- ప్రచారంలో దూసుకెళ్తున్న పద్మ, రోహిత్


పద్మాదేవేందర్‌రెడ్డి


మైనంపల్లి హన్మంతరావు మైనంపల్లి వాణి మైనంపల్లి రోహిత్‌రావు

ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల విషయంలో కొన్నిసార్లు ఆసక్తికర విషయాలు సంతరించుకుంటాయి. తండ్రీకొడుకులు, భార్యాభర్తలు, అన్నాదమ్ముళ్లు పోటీపడి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తుండడం చూస్తూనే ఉంటాం. కానీ, ఒకే ప్రత్యర్థిపై ఒకే కుటుంబానికి చెందిన వారు వరుసగా పోటీ చేయడం అరుదుగా జరుగుతుంది. ఇదే పరిస్థితి ఇప్పుడు మెదక్ నియోజకవర్గంలో కనిపించింది. ఎమ్మెల్యే పద్మపై మైనంపల్లి కుటుంబీకులు చాలా ఏళ్లుగా పోటీ చేస్తూ రావడం ఆసక్తి సంతరించుకుంది.

- మెదక్



ప్రస్తుత మెదక్ సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఉమ్మడి ఏపీలో 2004 అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ జిల్లా రామాయంపేట అసెంబ్లీ నియోజకవర్గ టీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేయగా, ఆమె ప్రత్యర్థిగా టీడీపీ నుంచి ప్రస్తుత మల్కాజిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సతీమణి మైనంపల్లి వాణి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చేందుకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు రామాయంపేట ఎమ్మెల్యేగా ఉన్న పద్మాదేవేందర్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో 2008లో జరిగిన రామాయంపేట ఉప ఎన్నికలో టీఆర్‌ఎస్ అభ్యర్థిగా మళ్లీ పద్మాదేవేందర్‌రెడ్డి పోటీ చేయగా, ఆమె ప్రత్యర్థిగా టీడీపీ నుంచి మైనంపల్లి హన్మంత రావు బరిలో నిలిచి గెలిచారు.

స్వతంత్ర అభ్యర్థిగా బరిలో..

అనంతరం నియోజకవర్గాల పునర్ విభజనలో రామాయంపేట నియోజకవర్గాన్ని రద్దుచేసి చిన్న శంకరంపేట, రామాయంపేట మండలాలను మెదక్ నియోజకవర్గంలో కలిపారు. ఈ నేపథ్యంలో 2009లో జరిగిన సాధారణ ఎన్నికల్లో టీడీపీ, టీఆర్‌ఎస్ పొత్తులో భాగంగా మెదక్ టికెట్‌ను మైనంపల్లి హన్మంతరావుకు కేటాయించడంతో పద్మాదేవేందర్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి మైనంపల్లి చేతిలో మరోసారి ఓటమి చవిచూశారు. ఆ తర్వాత 2014, 2018 లో వరుసగా పద్మాదేవేందర్‌రెడ్డి టీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తాజాగా మూడోసారి సైతం పద్మారెడ్డికి బీఆర్‌ఎస్ హైకమాండ్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది.



ఈసారి పద్మపై రోహిత్..

గతంలో మైనంపల్లి హన్మంతరావు, వాణి దంపతులు పద్మాదేవేందర్‌రెడ్డిపై పోటీ పడగా, ప్రస్తుతం వారి కుమారుడు రోహిత్‌రావు కాంగ్రెస్ అభ్యర్థిగా పద్మకు పోటీగా బరిలో నిలిచారు. నాడు తల్లీదండ్రులు, నేడు కొడుకు పోటీపడుతుండడంతో జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. 19 ఏళ్లుగా రాజకీయ వైరం వీరి మధ్యలోనే జరుగుతుండడం విశేషం.

ఖేడ్.. ఎలక్షన్ మూడ్

- ప్రధాన పార్టీల్లో సమసిన గొడవలు
- టికెట్ల కేటాయింపులో కొద్ది రోజులుగా ఆందోళన
- సమస్య పరిష్కారంతో కార్యకర్తల్లో జోష్


ఐక్యత చాటుతున్న కాంగ్రెస్ నేతలు సురేశ్ షెట్కార్, సంజీవరెడ్డి

నారాయణఖేడ్: నోటిఫికేషన్ విడుదల, ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి స్తబ్దతతో ఉన్న నారాయణఖేడ్ ఒక్క సారిగా ఎలక్షన్ జోష్‌లోకి వచ్చింది. గ్రూపుల బెడద, టికెట్ల పంచాయితీతో ఆయా పార్టీల కార్యకర్తల్లో అయోమయం నెలకొనగా ఒక్కొక్కటిగా సమసిపోవడంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. రాజకీయ పరంగా నారాయణఖేడ్ చైతన్య వంతమైన నియోజకవర్గం. కాగా ప్రధాన పార్టీల్లో టికెట్ల సమస్య నెలకొని చివరకు పరిష్కారమయ్యాయి. మొదట బీఆర్‌ఎస్ అభ్యర్థులను ప్రకటించగా సిట్టింగ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి టికెట్ దక్కింది. దీంతో ఆయన గ్రామాల్లో ప్రచారాన్ని ప్రారంభించారు. నియోజకవర్గంలో కేవలం బీఆర్‌ఎస్ మాత్రమే ప్రచారం కన్పించడం, ఇతర పార్టీల ప్రచారం అంతగా లేకపోవడంతో గ్రామాల్లో జోష్ కనిపించలేదు.

కాంగ్రెస్‌లో ఊహించని ట్విస్ట్..

కాంగ్రెస్‌లో మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి టికెట్ కోసం పోటీపడ్డారు. ఇద్దరు నాయకుల మధ్య సయోధ్యకు అధిష్టానవర్గం చర్చించినా ఫలితం కన్పించలేదు. టికెట్ దక్కించుకున్న సురేశ్ షెట్కార్, స్వతంత్రంగా పట్లోళ్ల సంజీవరెడ్డి బరిలోకి నిలిచేందుకు సిద్ధమై నామినేషన్ల దాఖలు చివరిరోజు జనసమీకరణ చేశారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో అయోమయం నెలకొనగా ఊహించిన విధంగా ఇద్దరు నాయకులు నామినేషన్ల చివరి రోజు ఒక్కటై అందరినీ ఆశ్చర్యపర్చారు. సురేశ్ షెట్కార్ ఒక మెట్టుదిగి తనకు వచ్చిన బీఫామ్‌ను సంజీవరెడ్డికి ఇవ్వడంతో ఇరు వర్గాలు కలిసిపోయి కార్యకర్తల్లో జోష్ వచ్చింది. ఖేడ్‌కు అత్యంత భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు నామినేషన్ ప్రక్రియకు తరలివచ్చారు.

బీజేపీలోనూ వర్గపోరు..

బీజేపీలోనూ వర్గ పోరు కొనసాగి చివరి నిమిషంలో సమసిపోయింది. టికెట్‌ను పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి ఆశించి పోటీపడ్డారు. సంగప్పకు టికెట్ కేటాయించడంతో విజయపాల్‌రెడ్డి కార్యకర్తల సమావేశంను నిర్ణయించారు. తన అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా టికెట్ కేటాయించడంతో అసహనానికి గురయ్యారు. వెంటనే పార్టీ అధిష్టానం కర్ణాటకకు చెందిన మాజీ మంత్రి ప్రభుచౌహాన్‌తోపాటు, పలువురు నాయకులు విజయపాల్‌రెడ్డితో చర్చించి సముదాయించారు. చివరకు మెత్తబడ్డ విజయపాల్‌రెడ్డి బీజేపీ అభ్యర్థి సంగప్పకు మద్దతు పలికి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇలా ప్రధాన పార్టీల్లో సమస్యలు సద్దుమణిగి ఎన్నికల మూడ్‌లోకి వెళ్లడంతో ఖేడ్‌లో ఎన్నికల జోష్ కనిపిస్తుంది.


సంగప్పకు స్వీటు తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి

క్లుప్తంగా

నాయకుల మాయలో పడొద్దు

మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి

బెజ్జంకి(సిద్దిపేట): ఎన్నికలప్పుడు వచ్చే నాయకుల మాయలో పడవద్దని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఓటర్లకు సూచించారు. మండలంలోని బెజ్జంకి క్రాసింగ్, ముత్తన్నపేట, నర్సింహులపల్లె, చిలాపూర్, చిలాపూర్ పల్లె, పోతారం, పెరకబండ గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఏఎంసీ చైర్మన్ కచ్చు చంద్రకళ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్‌రావు, సంపత్‌రెడ్డి, గౌతం రావు, శ్రీనివాస్ గుప్త నాయకులు, ప్రజా ప్రతినిదులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

కొండపాక(గజ్వేల్): కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు వస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని రాయవరంలో సర్పంచ్ పావనీతో కలిసి బీఆర్‌ఎస్‌కు మద్దతుగా శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలంటూ కాంగ్రెస్, డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ బీజేపీలు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ముచ్చటగా మూడోమారు గజ్వేల్ ఎమ్మెల్యే, సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి రాయవరంను మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కోల సద్గుణ, కిరణ్ కుమార్ చారి, మహిపాల్, కందూరి ఐలయ్య, పిస్క అమర్, కోల శ్రీనివాస్, కనకయ్య, మధుసూదన్‌రెడ్డి, లక్ష్మణ్ రాజు, ముష్టం శ్రీనివాస్‌గౌడ్, మల్లం ఐలయ్య, లగిశెట్టి కనకయ్య, సలీం, భూములుగౌడ్, శంకర్, కోరె చరణ్, కిష్టారెడ్డి, రమేశ్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు పేరుతో ఎస్సీల్లో చిచ్చు

- బీసీబంధు సైతం ఒకరిద్దరికే
- దుబ్బాక బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు
- పలు గ్రామాల్లో జోరుగా ప్రచారం


మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు

దుబ్బాకరూరల్: దళిత బంధు పేరుతో ఎస్సీల్లో చిచ్చు పెట్టి ఏ ఒక్కరికి దళిత బంధు ఇవ్వలేదని, బీసీబంధు ఒకద్దరికే ఇచ్చి మిగతా వారికి ఇవ్వకపోవడం బాధాకరమని బీజేపీ అభ్యర్థి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పెద్దగుండవెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు. ఎంపీగా గెలిచిన కొత్త ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గాన్ని ఎప్పుడూ పట్టించుకోలేదన్నారు. దుబ్బాకకు వచ్చే నిధులన్నీ సిద్దిపేట, గజ్వేల్‌కే మళ్లిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవి, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

తొగుట(దుబ్బాక): మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన 25 మంది మాల సంఘం నాయకులు శనివారం బీజేపీలో చేరారు. రఘునందన్‌రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పై నమ్మకంతో నియోజకవర్గంలోని యువకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. అనంతరం వెంకట్రావుపేట మాల సంఘం నాయకులు వడ్డె రాజు, మన్నె లక్ష్మీనర్సింలు మాట్లాడుతూ మాల సంఘం కమ్యూనిటీ భవనానికి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి శంకుస్థాపన చేసి ఏడాది గడిచినా నిధులు మంజూరు చేయలేదని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం, వెంకట్రావుపేట ఎంపీటీసీ కంకనాల నర్సింలు, మాల సంఘం నాయకులు నర్సింలు, వడ్డె కిష్టయ్య, పోతరాజు నరేశ్, కిషన్, సందీప్ పాల్గొన్నారు.


బీజేపీలో చేరుతున్న వెంకట్రావుపేట మాల సంఘం నాయకులు

కుటుంబ పాలనకు చరమగీతం

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని ధర్మారం, ఆరెపల్లి, లక్ష్మీనగర్‌లో దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలువురు యువకులు రఘునందన్ రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నీళ్లు నిధులు నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేవలం సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులకు, బీఆర్‌ఎస్ నాయకులకు సొంతమైందని మండిపడ్డారు. సిద్దిపేట దుబ్బాక నియోజకవర్గాలు తనకు రెండు కళ్లు అని చాటిన మంత్రి హరీశ్‌రావు దుబ్బాక అభివృద్ధిని మాత్రం విస్మరించాడని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ముల దేవరాజు, జిల్లా నాయకులు కాస్గంటి శ్రీనివాస్, అమర్, నిఖిల్, బాల్‌రెడ్డి, మహిపాల్, నవీన్, వెంకటేశ్, సురేశ్, తిరుపతి పాల్గొన్నారు.


ధర్మారంలో ప్రచారం చేస్తున్న రఘునందన్‌రావు

రాయపోలు(దుబ్బాక): అవినీతితో రాజ్యమేలుతున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని అంతం చేయాలని రఘునందన్‌రావు అన్నారు. మండలంలోని ఆరెపల్లి, లింగారెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో శనివారం రాత్రి ఇంటింటికీ తిరుగుతూ బీజేపీకి ఓటు వేయాలని కోరారు. తొమ్మిదేళ్లలో కేసీఆర్ అవినీతిమయంగా పాలన సాగించారని, అన్ని పథకాల్లో, అభివృద్ధి పనుల్లో అవినీతి రాజ్యమేలిందన్నారు.

డప్పు కొట్టు.. ఓటు పట్టు



చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని విఠలాపూర్, రంగాయపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్‌కు మద్దతుగా శనివారం జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్న కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయాలన్నారు. ప్రచారంలో భాగంగా ఆమె డప్పు కొట్టి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్యరెడ్డి, ఏఎంసీ చైర్మన్ వనిత, వైస్ చైర్మన్ కుంటయ్య, సొసైటీ చైర్మన్‌లు కనకరాజు, సదానందం గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్‌లు నవీన్, శ్రీనివాస్, ఎంపీటీసీ సునీత తదితరులు పాల్గొన్నారు.

అవ్వ చేతిలో చేయివేసి..



చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని సికింద్లాపూర్‌లో సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలను గుర్తించి రాజకీయ ప్రయోజనాలు ఆశించకుండా సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారన్నారు. కానీ కేసీఆర్ స్వార్థపూరిత పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలన కోరుకుంటున్నారన్నారు. సమావేశంలో డీసీసీ కార్యదర్శి మీసం నాగరాజు, నాయకులు కలీమొద్దీన్, మహేందర్, రాజు, అజ్జు, శేఖర్, వాహబ్, తదితరులు పాల్గొన్నారు.

ఓర్పుతో నేర్పుతూ..



నర్సాపూర్ రూరల్: మండల పరిధిలోని జక్కపల్లిలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి శనివారం ప్రచారం చేశారు. ఇందులో భాగంగా రైతుల వద్దకు వెళ్లి ధాన్యం నేర్పుతూ.. తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అభ్యర్థులు.. ఆస్తులు, కేసులు

సంగారెడ్డి/నర్సాపూర్/నారాయణఖేడ్: అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్ దాఖలు చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థుల ఆస్తులు, అప్పులను అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తమపై కేసులు సైతం ఉన్నాయని పేర్కొన్నారు.

భూపాల్‌రెడ్డి



ఖేడ్ అసెంబ్లీ స్థానానికి పోటీలో ఉన్న బీఆర్‌ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి తనకు రూ.4.20కోట్ల ఆస్తులు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. భూపాల్‌రెడ్డి పేరిట ఇన్నోవా క్రిస్ట, ఆడి కార్లు ఉన్నాయి. వివిధ గ్రామాల్లో వ్యవసాయ భూములు, ప్లాట్లు ఉన్నాయి. కోటి 61లక్షల 64వేల స్థిరాస్తులు, ఎల్ఐసీలో రూ.35లక్షల విలువ చేసే పాలసీలు ఉన్నాయి. తన వద్ద నగదు రూ.1.80 లక్షలు, 10 గ్రాముల బంగారం, వివిధ బ్యాంకుల్లో రూ.1.89 కోట్ల రుణాలు ఉన్నట్లు తెలిపారు. భూపాల్‌రెడ్డి సతీమణి జయశ్రీరెడ్డి పేరున రూ.6కోట్ల 28లక్షల 64వేల ఆస్తులు ఉన్నాయని, రూ.12 లక్షల విలువ చేసే 200 గ్రాముల బంగారం, నగదు రూ.1.20 లక్షలు, రూ.1.92 కోట్ల విలువ చేసే స్థిరాస్తులు ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తనపై నమోదైన కేసుకు సంబంధించి రూ.6వేలు జరిమానా చెల్లించారు.

పట్లోళ్ల సంజీవరెడ్డి



కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల సంజీవరెడ్డి తన పేరిట రూ.2.58 కోట్ల ఆస్తులు ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తనకు వివిధ బ్యాంకుల్లో కోటి 75 లక్షల 40వేల అప్పులు ఉన్నట్లు తెలిపారు. తన వద్ద 15 గ్రాముల బంగారం, ఇన్నోవా క్రిస్ట వాహనం ఉందని, వివిధ గ్రామాల్లో వ్యవసాయ భూములు ఉన్నాయని, చేతిలో రూ.1.50 లక్షల నగదు ఉన్నట్లు పేర్కొన్నారు. వెంకటేశ్వర థియేటర్‌లో 20 శాతం వాటా, వెంకటేశ్వర రైస్‌మిల్‌లో 20 శాతం వాటా ఉందన్నారు. భార్య అనుపమ వద్ద రూ.5వేల నగదు, మారుతి షిఫ్ట్, హోండాయ్ క్రైటా కార్లు, 100 గ్రాముల బంగారం, హైదరాబాద్‌లో ఫ్లాట్, మొత్తం రూ.48 లక్షల విలువ చేసే ఆస్తులు ఉన్నాయి. మొత్తం తనపై మూడు కేసులు ఉన్నాయి.

జన్‌వాడే సంగప్ప



బీజేపీ అభ్యర్థి జన్‌వాడే సంగప్పకు తన పేరిట రూ.7,72,500 విలువగల ఆస్తులు ఉన్నట్లు ఆఫిడవిట్‌లో తెలిపారు. అప్పులు రూ.31.7లక్షలు ఉన్నాయని, వ్యవసాయ భూములు, చేతిలో రూ.3లక్షలు, ఇన్నోవా క్రిస్ట, మారుతీ సుజుకి, షిఫ్ట్ కార్లు ఉన్నాయి. మొత్తం వీటి విలువ రూ.26.13లక్షలు. స్వంత గ్రామమైన చౌకాన్‌పల్లిలో భూమి ఉంది. భార్య గీతాదేవి వద్ద రూ.1.85 లక్షల నగదు, 150 గ్రాముల బంగారం, హైదరాబాద్‌లోని రాంనగర్‌లో ఇల్లు, వివిధ చోట్ల ప్లాట్లు, మొత్తం కలిపి రూ.60.90లక్షల విలువ చేసేవి ఉన్నట్లు తెలిపారు. సంగప్పపైన హైదరాబాద్‌లో ఒక కేసు ఉంది.

సునీతారెడ్డి



నర్సాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి రూ.1,87,79,802 చరాస్తులు కల్గి ఉన్నట్లు తన అఫిడవిట్‌లో వివరించారు. అందులో రెండు కార్లతోపాటు రూ.15 లక్షలు విలువ చేసే బంగారం, ఇన్సూరెన్సు పాలసీలతో పాటు పలు బ్యాంకుల్లో రూ. 1, 5,66,402 డిపాజిట్లు కల్గి ఉన్నాయని, చేతిలో రూ.2లక్షల నగదు కల్గి ఉన్నట్లు పేర్కోన్నారు. రెండు కోట్ల 25 లక్షల 97వేల రూపాయల విలువ చేసే స్థిరాస్తులు వంశపారంపర్యంగా వచ్చాయని ఆమె వివరించారు. రూ.43,69,902 వివిధ బ్యాంకుల్లో పంట రుణాలు, కార్ల రుణాలు, భవనాల రుణాలతోపాటు ఇతర రుణాలు కల్గి ఉన్నట్లు సునీతారెడ్డి వివరించారు. తన ఆదాయం రూ.40,71,580 ఉందని ఆమె పేర్కొన్నారు. తనపై ఐదు కేసులు నమోదయ్యాయని వివరించారు.

మురళీయాదవ్




నర్సాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీయాదవ్ తన ఆస్తులను ఎన్నికల నామినేషన్‌తో పాటు జత చేసిన అఫిడవిట్‌లో వివరించారు. తనకు రూ.29,64,021 చరాస్తులు ఉన్నాయని, తన భార్య రాజమణి పేరిట రూ.42,99,211 చరాస్తులు ఉన్నాయని, తనపై ఆధారపడ్డ వ్యక్తి వద్ద రూ.13,050 నగదు ఉన్నట్లు వివరించారు. తనకు రూ.15,79,566 స్థిరాస్తులు, తన భార్య పేర రూ. కోటి 60 లక్షల 54 వేల స్థిరాస్తులు ఉన్నాయని అయన పేర్కొన్నారు. అలాగే, తన భార్య పేరిట రూ.14లక్షలు బ్యాంకుల్లో రుణాలు పొందామని తన అఫిడవిట్‌లో వివరించారు. తన ఆదాయం రూ.7,53,666 ఉంటుందని, తన భార్య రాజమణి ఆదాయం రూ.23,10,351 ఉంటుందని మురళీయాదవ్ వివరించారు.

ఆవుల రాజిరెడ్డి



నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి తన ఆస్తులు, ఇతర వివరాలను తన నామినేషన్‌తో పాటు అఫిడవిట్‌లో అందజేశారు. ఆయన తన వద్ద రూ.40,49,712, తన భార్య శైలజ వద్ద రూ.45,50,758 చరాస్తులు ఉన్నాయని, తన కుమారుడు రిత్విక్ వద్ద రూ.9,10,000 చరాస్తులు ఉన్నాయని వివరించారు. తనకు వంశ పారంపర్యంగా రూ.29,68,625 ఆస్తులు వచ్చాయని తెలిపారు. కాగా తాను వివిధ బ్యాంకుల నుంచి రూ.73,30,346 రుణాలు కల్గి ఉన్నాయని, తన భార్య పేర వివిధ బ్యాంకుల్లో రూ.10,02,442 అప్పులు ఉన్నాయని పేర్కొన్నారు. తన వద్ద రూ.లక్షా 50 వేలు, తన భార్య వద్ద రూ.లక్ష నగదు ఉన్నట్లు తన అఫిడవిట్‌లో వివరించారు. తనపై ఎలాంటి కేసులు లేవని ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు.

జగ్గారెడ్డి



సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జగ్గారెడ్డి స్థిర ఆస్తులు (భూములు, భవనాలు), బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు(లోన్లు) ఏమి లేవని ఎన్నికల అఫిడవిట్‌లో తెలిపారు. ఆయన సతీమణి నిర్మల స్థిర ఆస్తుల విలువ రూ.3,97,14,477 వివిధ బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు(లోన్లు) రూ.1,56,679 గా పేర్కొన్నారు. చరా ఆస్తులు (వివిధ బ్యాంకుల్లో నగదు డిపాజిట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, జ్యువెలరీ) రూ.38,65,355 ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో సతీమణి నిర్మలకు సంబంధించివి రూ.20,80,380 గా తెలిపారు. వ్యవసాయ, వ్యవసాయేతర, భవనాలు, ఇల్లు, అప్పులు, జ్యువెలరీ, ఏమి లేవని, 2 కార్లు, లక్ష రూపాయల నగదు ఉన్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు.

చింతా ప్రభాకర్



సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్థిర ఆస్తులు విలువ(భూములు, భవనాల విలువ) రూ. 20,00,000 ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో తెలిపారు. ఇందులో ఆయన సతీమణి అరుణ స్థిర ఆస్తుల విలువ రూ.47,72,980 పేర్కొన్నారు. అలాగే, వివిధ బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు(లోన్లు) ఏమి లేవని చింతా ప్రభాకర్ తెలిపారు. ఇందులో ఆయన సతీమణి అరుణ పేరుతో ఉన్న అప్పులను రూ. 7,00,000 తెలిపారు. చరా ఆస్తులు (వివిధ బ్యాంకుల్లో నగదు డిపాజిట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, జ్యువెలరీ) ఏమీ లేవని వివరించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, వాహనాలు ఏమి లేవని, 50 గ్రాముల బంగారం, లక్షా యాభై వేల నగదు ఉన్నట్లు తెలిపారు.

పులిమామిడి రాజు



సంగారెడ్డి బీజేపీ అభ్యర్థి, పులిమామిడి రాజు స్థిర ఆస్తులు విలువ (భూములు, భవనాల విలువ) రూ. 48,64,701 ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో తెలిపారు. ఆయన సతీమణి మమత స్థిర ఆస్తుల విలువ రూ.69,52,412గా పేర్కొన్నారు. అలాగే, వివిధ బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు (లోన్లు) 3,33,81,390 కాగా, సతీమణి పేరుతో ఉన్న అప్పులను రూ.24,50,183 తెలిపారు. చరా ఆస్తులు (వివిధ బ్యాంకుల్లో నగదు డిపాజిట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, జ్యువెలరీ) రూ.3,94,00,131 ఉన్నాయని, ఇందులో మమతకు సంబంధించివి రూ.28,70,291 గా తెలిపారు. రాజుకి 49,495 రూపాయల నగదు ఉన్నట్లు పేర్కొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

WANTED

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం. జీతం: 18K. Ph: 9848571888/ 9640400073 [H-189349]

■ హైదరాబాద్‌లో ఇంటిపని వంటపని మరియు పిల్లలను చూసుకొనుటకు 45సం॥లోపు ఆడ పనివాళ్ళు. జీతం: 15,000/-, భోజన వసతి కల్పించబడును. Ph: 8143998280 [HA-14025]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.